ప్రజాశక్తి

ఆదివారం 5 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఆటో కార్మికులకు మెగా చెక్కు అందజేత
- ఆర్టీసీ బస్టాండు నుంచి మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ

చెక్కు అందజేస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి ఆనం, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పేద, మధ్య తరగతి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులో మినీ స్టేడియంలో శనివారం జరిగిన 'ఆటో డ్రైవర్ సేవలో' కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి లబ్ధిదారులకు మెగా చెక్కును అందచేశారు. తొలుత ఒంగోలు ఆర్టీసి బస్టాండ్ నుంచి మినీ స్టేడియం వరకు ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. కార్మిక కుటుంబాలకు మేలు జరగాలని, ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. ఒక్కొక్కరికి రూ.15 వేలు వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో ప్రకాశం జిల్లాలో మొత్తం 11,356 మంది లబ్ధిదారులకు 17 కోట్ల 3 లక్షల 40 వేల రూపాయలు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఎంపీ మాగుట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు సుదీర్ఘంగా ఆలోచించి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ పథకాన్ని అమలు చేస్తూ ఆటో డ్రైవర్లను ఆదుకోవటం శుభపరిణామమన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ సేవలో పథకంలో అర్హత కలిగిన ఒక్కొక్క కుటుంబానికి రూ.15 వేలు ఇస్తుందన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ హామీలకు కట్టుబడి అర్హత కలిగిన ఆటో డ్రైవర్లందరికి రూ.15 వేలు అందజేస్తుందన్నారు. జెసి ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఒంగోలు నియోజక వర్గ పరిధిలో 2,401 మందికి రూ.3.61 కోట్లు, సంతనూతలపాడు పరిధిలో 1,454 మందికి రూ.2.18 కోట్లు, కొండపి పరిధిలో 1,161 మందికి రూ.1.74 కోట్లు, దర్శి పరిధిలో 1,089 మందికి రూ.1.63 కోట్లు, కనిగిరి పరిధిలో 1,136 మందికి

▶ 2లో

ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే దామచర్ల, చిత్రంలో ఇన్‌ఛార్జి మంత్రి ఆనం, ఎంపి మాగుంట, మేయర్ సుజాత

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

రైతు సంఘం డిమాండ్

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పొగాకు రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఒంగోలులోని ఎల్బీజీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో బర్లి పొగాకు కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని, వర్జీనియా పొగాకు లోగ్రేడును రూ.20 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని రైతు సంఘం తీర్మానం చేసింది. సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు వద్ద బర్లీ పొగాకు ఇంకా 30 శాతం పైగా పంట మిగిలే ఉందన్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించి ఇప్పటికీ పూర్తిగా కొనుగోళ్లు జరపకపోవడం అన్యాయం అని విమర్శించారు. ఒక్కో బ్యారెన్‌కు రైతులకు రూ.4 నుంచి 5 లక్షలు నష్టం వచ్చిందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతుల ఆత్మహత్యలు ఆగవని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెనగలు కోల్డ్‌స్టోరేజ్‌లలో మూలుగుతున్నాయన్నారు. కనీసం క్వింటాల్‌కు రూ.10 వేలకు తగ్గకుండా కొనుగోలు చేస్తేనే రైతులు బతుకుతారన్నారు. జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ శనగలు పది వేలకు తగ్గకుండా కొనుగోలు జరపాలని డిమాండ్ చేస్తూ 6న కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాకు పెద్ద సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వెలుగొండ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలని తీర్మానం చేశారు. జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, బెజవాడ శ్రీనివాసరావు, ఎస్.కే.బాబు, ఊస వెంకటేశ్వర్లు, దుగ్గంపూడి తిరుపతి రెడ్డి, ఎం.రత్నారెడ్డి, టి.శ్రీకాంత్, కనపర్తి సుబ్బారావు, కరిచేటి హనుమంతరావు, గంగినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మతగణన కాదు.. కులగణన కావాలి

రౌండు టేబుల్ సమావేశంలో పార్టీల నేతలు

▶ 8లో

అన్ని వర్గాలకు అండగా 'కూటమి'

మంత్రి కొలుసు పార్థసారథి

ఆటో డ్రైవర్లకు చెక్కు అందజేస్తున్న మంత్రి పార్థసారథి, కలెక్టర్

ప్రజాశక్తి-అద్దంకి, బాపట్ల జిల్లా

అన్ని వర్గాల ప్రజలు అధిక ఆదాయం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం అద్దంకి పట్టణంలోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగింది. ముందుగా ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అద్దంకి బస్టాండ్ నుంచి ఎస్‌వి కన్వెన్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగా మంత్రి, అధికారులు, ఆటో డ్రైవర్లు తిలకించారు. బాపట్ల జిల్లాలో 6,859 మంది ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లైన లబ్ధిదారులకు రూ.10.28 కోట్ల నగదు పంపిణీ చేశారు. నగదును చెక్కు రూపంలో డ్రైవర్లకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. రహదారుల భద్రతకు సంబంధించిన బ్రోచర్‌ను మంత్రి విడుదల చేశారు. బాపట్ల నియోజకవర్గంలో 1,160 మందికి, వేమూరులో 1,207 మందికి, రేపల్లెలో 1,034 మందికి, అద్దంకిలో 1,262 మందికి, చీరాలలో 1,270 మందికి, పర్చూరు నియోజక వర్గంలో 926 మందికి లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన మాదిరిగా పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. డ్రైవర్లకు నగదు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో ప్రయాణిస్తే పోలీసుల నుంచి ఎలాంటి వేధింపులు ఉండవని చెప్పారు. ప్రభుత్వం వెచ్చిస్తున్న ప్రతి రూపాయిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలవరం ప్రాజెక్టును 2027 సంవత్సరంలో పూర్తి చేస్తామని దీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా అభివద్ధి జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా సూర్యలంక బీచ్ మరింత ప్రాచుర్యం పొందిందని, పొరుగు రాష్ట్రాల నుంచి పర్యాటకులు ప్రతివారం వేల సంఖ్యలో వస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లకు మరింత ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా పురోభివద్ధిలో పయనిస్తుందన్నారు. ఆటో డ్రైవర్లు మిగిలిపోయి ఉంటే వారందరూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిని పరిశీలించి తక్షణమే మంజూరు చేస్తామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పరంధామరెడ్డి, ఆర్డీవో టి.చంద్రశేఖర్, అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిఎల్‌డిఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, డ్వామా ఎపిడి సింగయ్య, అద్దంకి ఎఎంసి చైర్మన్ వి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ సమ్మె యథాతథం

ఎంఎంఆర్ సంస్థతో ఫ్యాక్టరీ ఓనర్స్ చర్చలు విఫలం

సంఘీభావం తెలుపుతున్న గ్రానైట్ ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

గత నాలుగు రోజులుగా గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్స్ సంయుక్త సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఫ్యాక్టరీ నిరవధిక మూసివేత కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం ఒంగోలులో ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులకు, ఫ్యాక్టరీ ఓనర్స్ సంఘాల నాయకులకు మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. మరోవైపు ఫ్యాక్టరీ ఓనర్స్ గత నాలుగు రోజులుగా ఫ్యాక్టరీలు మూత వేసి చేస్తున్న సమ్మెకు చీమకుర్తి ప్రాంతాల గ్రానైట్ రాళ్ల తరలింపు ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఫ్యాక్టరీ ఓనర్స్ చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. శనివారం ఒంగోలులోని గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో ఏఎన్‌ఆర్ ప్రతినిధులకు మరియు ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులకు మధ్య

▶ 2లో

జిల్లాలో యూరియా పుష్కలంగా ఉంది

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో యూరియా పుష్కలంగా ఉందని, రైతులు సంతోషంగా యూరియా తీసుకొనివెళ్ళవచ్చునని జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం బాపట్ల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కెలు, పిఎసిఎస్ కేంద్రాలు 21 ద్వారా 260 మెట్రిక్ టన్నుల యూరియాను 2,456 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 287 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

రూ.1.70 కోట్లు, మార్కాపురం పరిధిలో 1,831 మందికి రూ.2.74 కోట్లు, గిద్దలూరు పరిధిలో 1,211 మందికి రూ.1.81 కోట్లు, యర్రగొండపాలెం నియోజకవర్గంలో 1,073 మందికి రూ.1.60 కోట్లు ఇస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉండి ఆర్థిక సాయం అందకపోతే సమీపంలో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జెసి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, డిటిసి ఆర్.సుశీల, జడ్పీ సిఇఒ బి.చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లపోతు వెంకటేశ్వర్లు, టిడిపి ఒంగోలు నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారు మదన్, బోడపాటి వెంకట్, మహిళా అధ్యక్షురాలు పెద్దిశెట్టి లక్ష్మి, తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ కండె శ్రీనివాసులు, కార్పొరేటర్ ఆదిపూడి శంకర శాండిల్య, పసుపులేటి శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

డ్రైవర్‌గా మారిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు ఆటోడ్రైవర్ అవతారమెత్తారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంలో భాగంగా శనివారం ఒంగోలు నగరంలోని మినీ స్టేడియంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొనేందుకు తమ వాహనాలతో సహా ఆటో డ్రైవర్లు ఒంగోలు బస్టాండ్ నుంచి ర్యాలీగా నిర్వహించారు. ఇంతలో ఒక్కసారిగా ఎమ్మెల్యే దామచర్ల డ్రైవర్ సీట్లో కూర్చున్నారు. స్వయంగా ఆయనే ఆటో నడుపుకుంటూ మినీ స్టేడియం వరకు ర్యాలీకి నేతృత్వం వహించారు. ఎమ్మెల్యే నడుపుతున్న ఆటోలో ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి మాగుంట, మేయర్ గంగాడ సుజాత కూర్చుని ఈ ర్యాలీకి మరింత శోభ తెచ్చారు.

గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ సమ్మె యథాతథం

(మొదటి పేజీ తరువాయి)

చర్చలు జరిగాయి. గతంలో చెల్లిస్తున్న భేడుకు చెల్లిస్తున్న రూ 27,000 కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మరో రూ.8 వేలు మాత్రమే ఫ్యాక్టరీ ఓనర్స్ నెలనెలా చెల్లిస్తామని తెలిపారు. దీనికి అదనంగా ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు ఒక్క రూపాయి కూడా చెల్లించమని ఫ్యాక్టరీ ఓనర్స్ తెగేసి చెప్పారు. తాము చెల్లించే భేడుకు రూ.35 వేలు మీటర్‌కు 350 నుంచి 500 ఎస్ఎఫ్‌టి పెంచాలని ఫ్యాక్టరీ ఓనర్స్ కోరారు. మరోవైపు సంస్థ ప్రతినిధులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.35 వేలతో పాటు మరో రూ.35 వేలు అదనంగా చెల్లించాలని పట్టుబట్టారు. దీంతో ఇరు పక్షాల మధ్య చర్చలు విఫలమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఓనర్స్ సంఘాల తరఫున కాట్రగడ్డ రమణయ్య, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, లగడపాటి శ్రీనివాసరావు, కోడూరి వెంకట్రావు, మార్నేని బుజ్జి, సిహెచ్ మస్తాన్ రెడ్డి, క్రిష్ణపాటి శేఖర్ రెడ్డి ,చీమకుర్తి గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ పి రవి, ఉపాధ్యక్షుడు చలువాది బద్రి నారాయణ,, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రానైట్ ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ మద్దతు:

గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఫ్యాక్టరీలు మూత వేసి చేస్తున్న సమ్మెకు రామతీర్థం ప్రాంతంలోని గ్రానైట్ ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఫ్యాక్టరీ యజమానులు జరుపుతున్న న్యాయమైన పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మారం శ్రీనివాసరెడ్డి, కాట్రగడ్డ రాంబాబు, పమిడి రాంబాబు, ఎస్.కె షరీఫ్, పుత్తూరు నాగేశ్వరరావు, డి ఆంజనేయులు, ఇనగంటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంతువుల సంరక్షణ అందరి బాధ్యత

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ఘనంగా ప్రపంచ జంతువుల దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జంతువుల సంరక్షణ అందరి బాధ్యతని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అన్నారు. ప్రపంచ జంతువుల దినోత్సవం 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఒంగోలు సేవ్ ది యానిమల్ ఫౌండేషన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలులో సభ జరిగింది. కార్యక్రమానికి సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ చైర్మన్ తాటిపర్తి దివ్య అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ కుక్కలతో ఇబ్బందులు వస్తున్నాయని, వాటికి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్స్ ఒంగోలు నగరపాలక సంస్థ చేస్తుందన్నారు. సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ దివ్య మాట్లాడుతూ వీధి కుక్కలకు ప్రమాదం జరిగినా, ఇతర ఇబ్బందులు వచ్చినా వెంటనే వాటి సంరక్షణ బాధ్యత చూస్తున్నారన్నారు. జంతువుల సంరక్షణ చేస్తున్న యానిమల్ ఫౌండేషన్‌కు నగరంలో స్థలం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏదైనా కుక్క కరిస్తే వెంటనే వ్యాక్సినేషన్ వేయించుకోవాలన్నారు. మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలని, జంతువుల సంరక్షణకు అందరూ పూనుకోవాలని తెలిపారు. అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కోసూరి శ్రీదేవి, పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ ఎన్.జగత్ శ్రీనివాస్, ఏడి సురేంద్ర, డిప్యూటీ డైరెక్టర్ సంధ్యారాణి, జనసేన శ్రీనివాసరావు, అరిగ వీర ప్రతాప్, ప్రసన్న రాజు, సుధీర్ బాబు, సర్దార్ బాషా, చౌదరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

డిపోలలో మౌలిక వసతులు కల్పించాలి: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలోని అన్ని ఆర్టీసీ డిపోలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘ ప్రతినిధులు ఆర్టీసీ ఏఒ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైఫీ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో బస్సుల సంఖ్య పెంచాలని పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీ రోజురోజుకూ పెరుగుతుండగా ప్రస్తుతం ఉన్న బస్సులు సరిపోవడం లేదని, కొత్త బస్సులను వెంటనే కేటాయించాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని కోరారు. ఒంగోలు డిపోలో ప్రయాణికులు ఎక్కే, దిగే సమయంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆవరణలో పరిశుభ్రత, భద్రత, పారిశుధ్య చర్యలు మెరుగుపరచాలని పట్టుదలతో డిమాండ్ చేసిన డైఫీ నేతలు ఆర్టీసీలో ప్రయాణికుల అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైఫీ నగర అధ్యక్షులు పి.కిరణ్, నాయకులు పి రాంబాబు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

త్వరలో పరిశ్రమల రాయితీలు విడుదల

జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మద్దిపాడు

పరిశ్రమల రాయితీలను త్వరలో విడుదల చేస్తామని జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం బి.శ్రీనివాసరావు తెలిపారు. పారిశ్రామిక వాడైన గ్రోత్ సెంటర్లో శనివారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా సవరించిన జిఎస్టి 2.0 యొక్క ఫలితాలు ప్రతి కుటుంబానికి ఏ మేరకు లబ్ధి చేకూరుతుందో తెలియజేస్తున్నట్లు చెప్పారు. తగ్గిన జీఎస్టీపై ప్రజలకు కూడా అర్థమయ్యే విధంగా మీ వంతు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిఎస్టికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్ మోహన్, జీఎస్టీ అధికారి ప్రసన్నకుమార్ రెడ్డి, ఐలా కమిటీ సభ్యులు మండవ జయంత్ బాబు, గ్రోత్ సెంటర్ గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు మండవ రత్నాకర్ రావు, ఐలా కమిషనర్ సత్యనారాయణ, చింతల వెంకటేశ్వర్లు, చిరంజీవి కుమార్, కృష్ణ, పలువురు పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

చిన్నారులకు అన్నగా ఉంటా : కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అన్నలాగా ఉంటానని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని న్యూ వి.సి హాల్‌లో ప్రధానమంత్రి కేర్ మిషన్ వాత్సల్య పథకం క్రింద కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలతో జిల్లా కలెక్టర్ ముఖాముఖిగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆసరాగా ఉండటానికి జిల్లా కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించిందని ఆయన అన్నారు. జిల్లాకు సంబంధించి 6 మంది కోవిడ్ సమయంలో తల్లి దండ్రులను కోల్పోయారని చెప్పారు. ఈ ఆరుగురు పిల్లలు తిరుపతి, తెనాలి, కర్నూలు ప్రాంతాల్లో చదువుకుంటున్నారని వారి సంక్షేమం చూడవలసిన బాధ్యత తమకు ఉందన్నారు. 6 మంది పిల్లలు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇప్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులతో కలెక్టర్ వినోద్ కుమార్

శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బోనేని రమణమ్మ

ప్రజాశక్తి-కొమరోలు

బోనేని రమణమ్మ దంపతులు

కొమరోలు మండలం హసనాపురం గ్రామానికి చెందిన బోనేని రమణమ్మకు శ్రీశైలం దేవస్థానంలో ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు ఈ సందర్భంగా పలువురు మండల టిడిపి కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోనేని రమణమ్మ మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ సభ్యులు ముత్తుల అశోక్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు ఆశీస్సులతో నాకు శ్రీశైలం పుణ్యక్షేత్రం వైనటువంటి దేవస్థానానికి సభ్యులుగా నియమించినందుకు కతజ్ఞతలు తెలుపుతూ వారు నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రీశైలం దేవస్థానానికి సభ్యులు అయినా నేను నా వంతు నాకు ఉన్న పరిధిలో నేను కషిచేసి దేవాలయం అభివద్ధి కొరకు నా వంతు సాయశక్తుల కషి చేస్తానని ఆమె తెలిపారు.

దావా సమను

ఒంగోలు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No : 152/17

చుండూరి సురేష్ ... వాది

వర్సెస్

చుండూరి శ్రీనివాసులు (డైడ్) వగైరాలు .... ప్రతివాదులు

To

D8) శ్రీమతి పొన్నూరి సుజాత

భర్త వెంకట రామారావు, మెయిన్ రోడ్డు,పొన్నూరు, (గుంటూరు జిల్లా) ప్రస్తుతం బాపట్ల జిల్లా

వాది మీ వగైరాలపై దావా షెడ్యూల్ ఆస్తులను బాగ పంపిణీ నిమిత్తం దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 17.10.2025 కి వాయిదా వేసియున్నారు సదరు వాయిదా రోజున ఉదయం గం 10.30 నిమిషాలకు పై కోర్టు లో స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయును లేనియెడల మీ పరోక్షమందుతీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి అనుమతిన //

వాయిదా తేది 17-10-2025

ఇట్లు

M.అజయ్ బాబు

G.vరామమూర్తి

వాది తరుపున అడ్వకేట్లు

రాజా పానగల్ రోడ్డు, ఒంగోలు

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA

Arbitration Claim Petition No. 45/2025

Between:-

Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Governorpeta Branch, Vijayawada.

...Disputant

AND

Pandluri Sarath Babu & Others

...Opponents

Notice to Opponent No. 3

1. Noore Nagavardhini, D/o. Sreeramulu, R/o. D No:- 9-1-9, Hanispeta, Opp. Suresh Mahal, Chirala, Bapatla District.

(Opponent No. 3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 10-10-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada -520010 on **10-10-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 10-10-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

టిడిపి నేత దాష్టీకం

మార్కాపురం తహశీల్దార్‌పై దాడికి యత్నం

మద్యం మత్తులో వీరంగం

పోలీసులకు ఫిర్యాదు చేసిన తహశీల్దార్ చిరంజీవి

ప్రజాశక్తి-మార్కాపురం

తహశీల్దార్ చిరంజీవి

కూటమి ప్రభుత్వ పాలనలో అధికారులకూ రక్షణ కరువైంది. మార్కాపురం మండలంలోని కోలభీమునిపాడు గ్రామానికి చెందిన ఓ టిడిపి నేత శనివారం రాత్రి మద్యం మత్తులో తహశీల్దార్ చిరంజీవిపై దుర్భాషలాడి దాడి చేసేందుకు ప్రయత్నించిన సంఘటన సంచలనం కలిగించింది. వివరాలు ఇలా... మండలంలోని కోలభీమునిపాడు గ్రామానికి చెందిన మందా రత్తమ్మ తన పొలాన్ని మ్యుటేషన్ చేయాలని దరఖాస్తు చేసుకుంది. ఇంతవరకు మ్యుటేషన్ చేయలేదని ఆగ్రహంతో గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బి పోలిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలిసి శనివారం రాత్రి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. 'మా పొలాలు సర్వే చేయవు.. మ్యుటేషన్ చేయవు..' అంటూ ఆగ్రహంతో ఊగిపోతూ పత్రికల్లో రాయలేని భాషలో దుర్భాషలాడారు. దాడికి ప్రయత్నించడంతో పక్కనే ఉన్న సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో నివ్వెరపోయిన తహశీల్దార్ చిరంజీవి సమాచారాన్ని మార్కాపురం పట్టణ పోలీసులకు తెలియజేశారు. పోలీస్ సిబ్బంది హుటాహుటిన తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ విషయమై మార్కాపురం తహశీల్దార్ చిరంజీవిని వివరణ కోరగా గ్రామానికి చెందిన పోలిరెడ్డి తన కార్యాలయానికి వచ్చి మద్యం సేవించి దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించాడని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బ్రీత్ ఎనలైజింగ్ టెస్ట్ చేయించగా మద్యం సేవించినట్లు తేలిందని తహశీల్దార్ చిరంజీవి చెప్పారు. కాగా మందా రతమ్మకు చెందిన పొలాన్ని 2025 సెప్టెంబర్ 6న మ్యుటేషన్ చేసినట్లు ఆయన తెలిపారు. తమ దగ్గర వారికి సంబంధించి ఎలాంటి పిటిషన్లు పెండింగ్లో లేవని స్పష్టం చేశారు. కాగా తహశీల్దార్‌పై దాడి సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూడా చెప్పడంతో రెవెన్యూ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసును రాజీ చేసేందుకు టిడిపి నేతలు రంగంలోకి దిగారు.

జీఎస్‌టీ తగ్గుదలపై అవగాహన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్‌లో భాగంగా సంతనూతలపాడు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ యంత్ర పరికరాలు, అనుబంధ శాఖలలో వ్యవసాయ వినియోగ వస్తువుల మీద జిఎస్టి తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిఎస్టి తగ్గుదలకు సంబంధించిన కరపత్రాలను రైతులకు పంపిణీ జేశారు. కావున కొనుగోలు సమయంలో ఈ అవకాశాన్ని రైతులు ఉయోగించుకోవాలని, వ్యవసాయంలో ఉపయోగించే ట్రాక్టర్లు, బిందు సేద్య పరికరాలు, ఇతర యంత్రాలపై పన్నును 5 శాతం తగ్గించడం ద్వారా వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, తక్కువ పన్నుల కారణంగా ఆధునిక సాంకేతికత రైతులకు అత్యంత చేరువవుతుందని మండల వ్యవసాయ అధికారి పి పావని తెలియజేశారు.

తగ్గిన జిఎస్‌టితో రైతుల్లో ఆనందం

ప్రజాశక్తి-పెద్దారవీడు

జిఎస్‌టి తగ్గుదలతో ట్రాక్టర్లు కొనుగోలు చేస్తున్న రైతన్నల్లో ఆనందం నిండుకుంటుందని మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ అన్నారు. పెద్దారవీడు బస్టాండు నుంచి మండల కార్యాలయాల సముదాయం వరకు జిఎస్‌టి తగ్గుదలపై అవగాహన కల్పిస్తూ అధికారులు, టిడిపి నాయకులు శనివారం ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ట్రాక్టర్లు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ట్రాక్టర్లతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై ధరలు తగ్గుతున్నట్లు చెప్పారు. గతంలో 18 శాతం జిఎస్‌టి ఉండేదని, ఇప్పుడు 5 శాతానికి పరిమితం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు సొసైటీ అధ్యక్షులు చింతకుంట రాజేశ్వరరెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు గొట్టం రామనారాయణరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కడియం రామయ్య, టిడిపి నాయకులు గొట్టం రామకృష్ణారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం నియోజకవర్గంలో..

బెల్ట్ షాపుల దందా?

ప్రజాశక్తి-పుల్లలచెరువు

యర్రగొండపాలెం నియోజకవర్గంలో బెల్టుషాపుల దందా సాగుతోంది. బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోంది. ఎంతగా అంటే జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజున కూడా ప్రవాహం ఏమాత్రం తగ్గలేదు. ఎవరి పుట్టినరోజులయినా తమకు సంబంధం లేదని, తమ బెల్టు వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగాల్సిందేనని నిర్వాహకులు అంటున్నట్లు సమాచారం. తమకు టిడిపి యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి అండగా ఉన్నాడని, తమ వ్యాపారానికి ఎలాంటి ఢోకా లేదని చెబుతున్నట్లు తెలిసింది. ఐదు మండలాలలో ఉన్న మద్యం షాపుల నుంచి నెలకు ఇంత చొప్పున ఇన్‌ఛార్జికి కూడా ఇస్తున్నట్టు వినికిడి. నియోజకవర్గంలోని బ్రాందీ షాపులు నిర్వహిస్తున్న యజమానులే కింది స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఎవరికి ఇచ్చే వాటా వారికి ఇస్తున్నామని చెబుతున్నట్లు సమాచారం. కాగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో పనిచేస్తున్న ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ అధికారులకు బెల్టు దందాలు కనిపించడం లేదా అన్న ప్రశ్న ఉదయిస్తోంది. బెల్టు షాపుల ద్వారా మద్యం ప్రవాహం వారి కళ్ల ముందు కనిపిస్తున్నా చూసీచూడనట్లు ఉంటున్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఏ అధికారి అయినా పల్లెల్లో బెల్ట్ షాప్ నిర్వహించే వారిని హెచ్చరించి నిబంధనలు పాటించాలని అడిగితే ఆ అధికారిపై జిల్లా నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. నిబంధనలను పాటించి జిల్లా స్థాయి అధికారుల దృష్టిలో 'చెడ్డ పేరు' మనకెందుకులే అని అధికారులు నియోజకవర్గంలో మద్యం వ్యాపారంలో వారి వాటా వారు అందుకుంటున్నట్లు చెబుతున్నారు.

గ్రామాలలో బెల్టు షాపుల నిర్వహణ ఇలా?

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాలలో బ్రాందీ షాపు యజమానులు తమ సంపాదనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. ఐదు సంవత్సరాలలో కోట్ల సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని గ్రామాలలోని బెల్ట్ షాపులు నిర్వహించే వారి ద్వారా బ్రాందీ షాప్ యాజమాన్యం ఒక్కొక్క బెల్ట్ షాప్‌నకు రూ.30,000 చొప్పున వసూలు చేసినట్లు వినికిడి. రెండు వేల జనాభా ఉన్న చిన్న గ్రామమైనా సరే కనీసం ఐదు బెల్ట్ షాపులు

బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసే ఆటో ఇదే!

ఉంటున్నట్లు చెబుతున్నారు. ఒక్క సీసా రూ.200కు బ్రాందీ షాపువారు ఇస్తే, బెల్టు షాపుల్లో రూ.280 నుంచి రూ.300 వరకు తీసుకుంటున్నట్టు తెలిసింది. కొన్ని గ్రామాలలో మరీ అధిక రేట్లలో అమ్ముకుంటున్నారు. గ్రామాలలోని మహిళలు సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా పట్టించుకోవటం లేదని మహిళలు వాపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతోందని, ఇది ఇలానే కొనసాగితే మందు బాబుల ఆగడాలు మితిమీరేలా ఉన్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై టిడిపి జిల్లా నాయకులకు సమాచారం ఇచ్చేందుకు కొద్ది రోజుల్లో మహిళలు జిల్లా కేంద్రానికి వెళుతున్నట్లు సమాచారం.

ఆటోల ద్వారా మద్యం సరఫరా?

బ్రాందీ షాప్ యజమానులు మండలానికి రెండు, మూడు ఆటోలను వారి ఆధీనంలో పెట్టుకొని ఆటోల ద్వారా గ్రామాలకు సప్లై చేస్తూ కొన్ని లక్షలు వెనకేసుకుంటున్నట్లు సమాచారం. పల్లెలు, పట్నాలు అని తేడా లేకుండా మద్యం ఏరులై పారుతోంది. దసరా సెలవులకు వచ్చిన యువకులు మద్యం మత్తులో మునిగితేలారు. మరికొందరు ఉదయాన్నే వారి దినచర్యను మద్యంతోనే ప్రారంభిస్తున్నారు. అధిక సంఖ్యలో యువత మద్యానికి బానిసై చెడుదారులు తొక్కుతున్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి బెల్టు షాపులను నియంత్రించి, బ్రాందీ షాప్‌లు నియంత్రణ పాటించేలా చర్యలు తీసుకొని, యువతను కాపాడాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనం

మెనూ ప్రకారం నిర్వహించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న ఎంఈవో ఆంజనేయులు

మండలంలోని గంజివారిపల్లి జడ్పీ, ఎస్సీ పాఠశాల, జంగం వారిపల్లి పాఠశాలలను ఎంఈవో పి ఆంజనేయులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలలోని రికార్డులు, రిజిస్టర్‌లు పరిశీలించారు. పాఠశాలలలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు విద్యార్థిమిత్ర కిట్లతో పాటు ప్రతి రోజు యూనిఫామ్ వేసుకొనేలా చూడాలన్నారు. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి హోలిస్టిక్, ప్రోగ్రెస్ కార్డులలో, ఆన్‌లైన్‌లో ఫలితాలు పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థి ప్రగతి పత్రాలు విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మార్కులు తెలపాలని ఆయన కోరారు. గంజివారిపల్లి హైస్కూల్, ప్రైమరీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా మెరుగ్గా చేయాలని ఆదేశించారు. గంజివారిపల్లిలో గుడ్లు, చిక్కీల వాహనాన్ని తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుడ్ల బరువు, చిక్కీల తయారీ తేదీ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం, టాయిలెట్ రూమ్‌ల నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ఎక్కడైనా అవకతవకలు జరిగితే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, సంకీర్తన, మల్లిఖార్జున, ఉపాధ్యాయులు శ్రీకాంత్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన తండ్రీ కొడుకులు

బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

బైకును బస్సు ఢీకొన్న సంఘటన మండలంలోని అడ్డరోడ్డు వద్ద శనివారం తెల్లవారుజామున జరిగింది. చినగుడిపాడు నుంచి వి ప్రసాద్ అతని కుమారుడు ప్రవీణ్ బైక్‌పై దోర్నాలకు బయలుదేరారు. అడ్డరోడ్డు సమీపంలో విజయవాడ నుంచి శ్రీశైలం వెళ్లే ఏపీ 40 జెడ్ 0189 సూపర్ లగ్జరీ బస్సు ఢీకొనడంతో తండ్రీ కొడుకులకు గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా వారిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఎపిఎం పిచ్చయ్యకు వినతి అందజేస్తున్న రఫి

'విఓఎ'లకు 5జి ఫోన్‌లు ఇవ్వాలి

ఆన్‌లైన్ వర్క్ నిలిపివేస్తామని విఓఎల హెచ్చరిక

ప్రజాశక్తి-మార్కాపురం

ఇది వరకు ఇచ్చిన సెల్‌ఫోన్‌లు సక్రమంగా పనిచేయడం లేదని, వాటి వినియోగ కాల పరిమితి కూడా దాటిందని, 'విఓఎ'లకు 5జి ఫోన్‌లు ఇవ్వాలని 'ఎపి వెలుగు విఓఎ ఉద్యోగుల సంఘం తరపున సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫి విజ్ఞప్తి చేశారు. అప్పటి వరకు ఆన్‌లైన్ వర్క్ నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు విఓఎలతో కలిసి ఎపిఎం డి పిచ్చయ్యకు శనివారం వినతిపత్రం అందించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి రఫి మాట్లాడుతూ ప్రభుత్వం ఫోన్‌లు ఇవ్వకుండా ఆన్‌లైన్ వర్క్ చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. వెంటనే 5జి ఫోన్‌లు, సిమ్‌లు విఓఎలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ పని భారం తగ్గించాలని కోరారు. పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలని అన్నారు. కాలపరిమితి జీవోను వెంటనే రద్దు చేయాలని, విఓఎలకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ వర్క్ నిలిపి వేస్తున్నట్లు విఓఎలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ అనిత, రత్నకుమారి, రంజాన్‌బి, బి గంగాభవాని, డి ఖాశింబీ, శ్వేత, కె దేవకుమారి, జి ఒలీవా పాల్గొన్నారు.

సైబర్ ఉచ్చులో పడవద్దు: ఎస్ఐ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆధార్ ఎనేబుల్ట్ పేమెంట్ సిస్టం తరహాలో సైబర్ నేరస్తులు కొత్త తరహాలో ప్రజలు మోసం చేస్తున్నారని ఎస్ఐ మహేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజ్ ఆదేశాల మేరకు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ప్రజలకు పోలీసుల తరపున అవగాహన కల్పిస్తున్నామన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాం, మీ ఆధార్ కార్డుకు మీ మొబైల్ నెంబర్ లింక్ కాలేదని, సైబర్ నేరస్తులు నీ మొబైల్ ఫోన్‌కి ఓటీపీ పంపిస్తున్నామని చెప్పి బ్యాంకు ఖాతా నుంచి నగదును దొంగతనం ఈ తరహాలో కూడా చేస్తారని తెలియజేశారు. ప్రజలు ప్రత్యేకంగా యువత సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఆయన హెచ్చరించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని వారికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న చేనేత నాయకులు

చేనేతలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

ప్రజాశక్తి - చీరాల

చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. చేనేత కార్మిక సంఘ రాష్ట్ర మహాసభలు సత్తెనపల్లిలో జరుగుతున్న సందర్భంగా వేటపాలెం, చేనేతపురి, ఈపురుపాలెం, చీరాల ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సిఎం ఇచ్చిన హామీ మేరకు ప్రతి చేనేత కార్మికునికి ఏడాదికి రూ.25వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. చేనేత పరిశ్రమపై విధించిన జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలని కోరారు. ఆప్కో, చేనేత సహకార సంఘాల బకాయిలు విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో చేతి వృత్తి సంఘాల సమన్వయ కమిటీ జిల్లా కార్యదర్శి పి కొండయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గద్దె హేమ సుందరరావు, ఎర్రం రాధాకృష్ణ, బండారు శ్రీరాములు, అనుభవం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులు

దేవస్థాన పాలకవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండల చైర్మన్‌గా చుండూరి మురళి సుధాకరరావు ప్రమాణస్వీకారం శనివారం చేశారు. అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి హనుమాన్ చాలీసా పఠిస్తూ ర్యాలీ నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధికి కట్టుబడి ఉంటానని చైర్మన్ మురళి సుధాకరరావు చెప్పారు. సహాయ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మంది సభ్యులు, ఒకరు దేవస్థానం ప్రధాన అర్చకులు కోటా లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్‌గా ఎన్నికైన మురళి సుధాకరరావును ప్రమాణస్వీకారం చేపించిన తరువాత సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు చేపట్టిన మురళి సుధాకరరావు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి పాలకవర్గ చైర్మన్‌గా ఎంపిక చేయడం తన అదృష్టమని అన్నారు. దాతల సహకారంతో దేవస్థానం అభివృద్ధికి ముందు వరుసలో ఉంటానని అన్నారు. సింగరకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మంత్రి గొట్టిపాటి సహకారంతో కృషి చేస్తానని అన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి -మార్టూరు

స్థానిక ముస్లిం ఏరియాలో జాతీయ పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. అంగన్వాడి సెంటర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోషకాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శిరీష, కార్యకర్తలు జె దయమ్మ, ఫాతిమా, జి విజయలక్ష్మి, సిహెచ్ నాగమ్మ, నాగజ్యోతి పాల్గొన్నారు.

వైసిపి కన్వీనర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడికి చెందిన వైసిపి మండల కన్వీనర్ రావూరి వేణు బాబు దసరా పండుగ సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి వాణిజ్య విభాగం నాయకులు మువ్వ రాంబాబు, కృష్ణ, హనుమంతరావు, లక్ష్మీనారాయణ, నరేంద్ర, చందు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలపై అవగాహనా సదస్సు

కరపత్రం ఆవిష్కరించిన సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్

ప్రజాశక్తి - దర్శి

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపై అవగాహన సదస్సు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో సదస్సు ప్రచార కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. దర్శిలో సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలు జరుగుతున్న సందర్భంగా అక్టోబరు 9న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగే సదస్సుకు మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు హాజరవుతారని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు తమ కోర్కెలను అమలు కోసం కూటమి ప్రభుత్వానికి మద్దత్తు ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలైన 12వ పిఆర్‌సి అమలు కోసం డిఏలు, ఐఆర్‌ల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని నవంబరు 7 నుంచి 9వరకు జరిగే సిఐటియు ప్రకాశం జిల్లా మహాసభల్లో చర్చించి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎం రమేష్

కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు మాట్లాడుతూ సిఐటియు జిల్లా మహాసభలు దరిశిలో మెదటిసారిగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలను జయప్రధానికి సహాయ, సహాకారాలు అందించాలని కోరారు. రైతు సంఘం నాయకులు సందు వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య, సిఐటియు నాయకులు ఉప్పు నారాయణ, సిహెచ్ ఆదినారాయణ, గర్నెపూడి జాన్ సామ్యేల్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మాట్లాడుతున్న రాజశేఖర బాబు

చెక్కులు పంపిణీ చేస్తున్న చీరాల ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల మేనిఫెస్టోలో లేనప్పటికీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకం ప్రారంభంలో ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ఆగస్టు 15న సిఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ నెరవేర్చారని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర బాబు అన్నారు. పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల సేవా పథకం ర్యాలీ జెడా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డిఓ పి గ్లోరియా, తహశీల్దారు సలీమా, కమిషనర్ రఘునాథరెడ్డి, ఎంవిఐ రంగారావు, టిడిపి నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ, బొంతు శివ సాంబిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, గిరిజరాణి, నక్కల వెంకటస్వామి, ఫరీద్ మస్తాన్, ఆంధ్రేయ పాల్గొన్నారు.

రేపల్లె : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని మంత్రి సోదరులు శివప్రసాద్ అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాని శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, కొలసాని రాము, ఆర్డీఓ రామలక్ష్మి, డిఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పామూరు : ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేసిన ఘనత సిఎం చంద్రబాబుదేనని మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య అన్నారు. బోట్లగుండూరులో ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు కె కేశవరావు, రమణయ్య, ఒంగోలు ప్రతాప్, ఎన్ పుల్లయ్య, ప్రభాకర్, కొండయ్య మహేష్, పాల్గొన్నారు.

వేమూరు : శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ఆటో డ్రైవర్లకు దసరా కానుక అందించారు. సెంటర్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. 1207 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున బ్యాంకు కాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తూనుగుంట్ల సాయి బాబా, కనగాల మధుసూధన ప్రసాద్, వేమూరు సొసైటీ చైర్మన్ ఉష రాజేష్, మైనేని మురళీకృష్ణ ఉన్నారు.

చీరాల : ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అన్ని వేళల అండగా ఉంటుందని, అభివృద్ధి కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఆటో డ్రైవర్లు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం వద్ద ఆయన జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌టిఓ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి : ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఒక్కొక్క ఆటో డ్రైవర్‌కు రూ.15వేల చొప్పున బ్యాంకు కాతాల్లో జమ చేసినట్లు శాసన సభ్యులు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా ఆటో నడిపి టిడిపి శ్రేణులు, ఆటో డ్రైవర్లకు ఉత్సాహాన్ని నింపారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో 1136 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.70లక్షల ఆర్థిక సాయం అందజేసిందని తెలిపారు. అమరావతి గ్రౌండ్స్‌కు చేరుకుని సీఎం చంద్రబాబు నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌పైన వీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఒ కేశవర్ధన్‌రెడ్డి, డిఎల్‌డిఓ కె శ్రీనివాసరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామలాకాశిరెడ్డి, ఎఎంసి చైర్మన్ యారవ రమాదేవి, శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, బాలు ఓబులురెడ్డి, కొండ కృష్ణారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, తమ్మినేని వెంకటరెడ్డి, ఆర్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ నాగార్జున యాదవ్, షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు

ఆటో నడుపుతున్న కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ఆటో స్టాండుకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఆటో స్టాండ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ ఫ్రెండ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టర్ వి వినోద్ కుమార్‌కు శనివారం వినతి పత్రం అందించారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా విచ్చేసిన ఆయనను కలిశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఆటో స్టాండుకు అవకాశం కల్పించాలని కోరారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఓనర్లతో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ తంగిరాల వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్ నాయకులు ఎస్‌కె భాషా పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నేషనల్ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపిక

ప్రజాశక్తి - వేటపాలెం

చినగంజాం మండలంలోని కడవకుదురు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎం ఐశ్వర్య ఇటీవల జరిగిన జూనియర్స్ స్టేట్ అథ్లెటిక్స్ మీట్‌లో ప్రదర్శన కనబరచి గోల్డ్ మెడల్ సాధించింది. హర్యాణాలో జరుగనున్న నేషనల్ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు కుర్రా రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం అభినందించారు. ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించిన విద్యార్థిని ఐశ్వర్యను చూసి తోటి విద్యార్థులు ప్రేరణ పొందాలని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చూపి స్వర్ణ పతకం సాధించాలని ఆకాంక్షించారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

షుగర్ వ్యాధితో కంటిచూపు కోల్పోయిన యద్దనపూడికి చెందిన షేక్ సుభాని జీవనాధారం లేక పోవడంతో వృద్ధురాలైన ఆయన భార్య కుటుంబ భారాన్ని తన భుజాలపై వేసుకొని ఒంటరి పోరాటం చేస్తూ కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతుంది. ఈ సమాచారం తెలుసుకున్న మార్టూరు హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలీ, సభ్యులు రూ.7వేలు నగదు, బియ్యం బస్తా అందజేశారు. కార్యక్రమంలో కేబుల్ భాషా, పుట్టా అయ్యప్ప స్వామి, విశ్రాంత ఎస్ఐ కె హరిబాబు, షేక్ హబీబా, బొల్లాపల్లి పౌలు, బెన్నీ పాల్గొన్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఉపాధి హామీ పథకం అమలులో మార్పుల కారణంగా మండలంలోని 20 గ్రామాల్లోని 28వేల మంది కూలీలు, 16 వేల మంది జాబ్ కార్డుదారులు ఈకేవైసీ తప్పకుండా నమోదు చేయించుకోవాలని ఎపిఓ ఎం బాలకృష్ణానాయక్ తెలిపారు. ఈకేవైసీ చేయించని జాబ్ కార్డు దారులు లేదా శ్రామికులకు రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకం నందు పనులు కల్పన చేయడం జరగదని అన్నారు. ప్రభుత్వ రాయితీలు, పనులు అందుతాయని తెలిపారు. ఈనెల 6లోపు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ఆధార్ అనుసంధానాన్ని పరిశీలిస్తున్న పీడీ జోసఫ్‌కుమార్

ఆటో డ్రైవర్లకు చెక్కులు పంపిణీ

మార్కాపురం డివిజన్‌లోని మూడు నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమం ● ఆటో నడిపిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ఆటో డ్రైవర్ల సేవలో.. కార్యక్రమంలో భాగంగా మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం మూడు నియోజకవర్గ కేంద్రాల్లో ఆటో డ్రైవర్లకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతోందని నారాయణరెడ్డి అన్నారు. మిగిలిన హామీలు కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో పాటు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి పివి క్రిష్ణారావు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, ఆర్‌టిఒ శ్రీచందన, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావులతో పాటు ఆటో డ్రైవర్లు ప్రదర్శనగా వ్యవసాయ మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాలలో రూ.15,000 జమ కానుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు: ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరులో ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



మార్కాపురంలో చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కందుల

తెలిపారు. శనివారం పట్టణంలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఆటో డ్రైవర్ సోదరులతో కలిసి స్వయంగా ఆటో నడిపి అందరినీ అబ్బుర పరిచారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి, కుమ్మరాంకట్ట, రైల్వే స్టేషన్ రోడ్, అన్న క్యాంటీన్, రాచర్ల గేట్ సెంటర్‌ల నుంచి మార్కెట్ యార్డ్ వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల అరాచక పాలనలో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వారి రుణభారం తగ్గించే దిశగా 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని సంవత్సరానికి ప్రతి కుటుంబానికి మూడు ఉచిత సిలిండర్లను అందిస్తున్నామని, పెన్షన్ 3000 రూపాయలు నుంచి 4000 రూపాయలకు ఒకేసారి పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో 1,211 మంది ఆటో డ్రైవర్లకు రూ. 1,81,65,000-00 లు, అక్షరాల కోటి ఎనబై ఒక లక్ష అరవై ఐదు వేల రూపాయలు అకౌంట్లో జమ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, రాష్ట్ర గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కటికే యోగానంద్, ఎడ్యుకేషన్ మరియు వెల్ఫేర్ డైరెక్టర్ గోన చెన్నకేశవులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, ఒంగోలు జిల్లా జనసేన నాయకులు లంకా నరసింహారావు, కూటమి నాయకులు పిడతల రమేష్‌రెడ్డి తదితర నాయకులు మరియు ఆటో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: కూటమి ప్రభుత్వం పేద ప్రజల మేలు కోరే ప్రభుత్వమని రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్, టీడీపీ జిల్లా



వైపాలెంలో చెక్కు పంపిణీ చేస్తున్న నూకసాని, ఎరిక్షన్‌బాబు

అధ్యక్షుడు నూకసాని బాలాజీ అన్నారు. రాష్ట్రంలో సొంత ఆటో, ట్యాక్సీ, క్యాబ్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ సేవలో అనే పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో శనివారం ప్రారంభించిన సందర్భంగా యర్రగొండపాలెంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి సుమారు 400 మంది ఆటో డ్రైవర్లు తమ ఆటోలతో పట్టణంలోని ఆర్‌అండ్‌బి బంగ్లా నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో నూకసాని బాలాజీ మాట్లాడారు. ముందుగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే ప్రభుత్వమని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఎల్ఈడి స్క్రీన్‌పై ప్రత్యక్షంగా వీక్షించారు. మొత్తం నియోజకవర్గ పరిధిలోని 1074 మంది ఆటోల లబ్ధిదారులకు రూ.1,60,95000 చెక్కును అందజేశారు. దీంతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపీడీఓలు బి శ్రీనివాసులు, మరియదాసు, రాజ్ కుమార్, తహశీల్దార్ మంజునాథరెడ్డి, ఎస్ఐ చౌడయ్య, రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్లు సేవ్యానాయక్, చెవుల అంజయ్య, బీజేపీ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు పెరుమాళ్ల మల్లికార్జునరావు, చిట్టేల వెంగళరెడ్డి, వేగినాటి శ్రీనివాస్, బివి సుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, కంచర్ల సత్యనారాయణగౌడ్, చీదెళ్ల నాగేశ్వరరావు, పోట్ల గోవిందు, మేకల వలరాజు, మల్లికార్జునచారి, మెడబలిమి అచ్యుతరావు, మస్తాన్‌వలి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్లు ఆధార్ అనుసంధానం చేయాలి

ప్రజాశక్తి-టంగుటూరు

జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు నూరు శాతం కళ్లు ఆధార్ అనుసంధానం చేసి జాబ్ కార్డు లింక్ చేయాలని పిడి జి జోసఫ్‌కుమార్ అన్నారు. టంగుటూరు మండలంలోని వల్లూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించారు. అనంతరం కూలీలకు కళ్లు-ఆధార్-జాబ్ కార్డు లింకు అనుసంధానం మండలంలోని కూలీలు అందరికీ నూరు శాతం పూర్తి చేయాలని ఎపివో ఎస్ మాచర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూలీలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జవ్వాజి రాజు

సమానత్వం కోసం.. కెవిపిఎస్ ఆవిర్భావం

జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు

ప్రజాశక్తి-మార్కాపురం

'కెవిపిఎస్' ఆవిర్భవించింది అన్ని వర్గాల ప్రజలకు సమానత్వం కోసం పనిచేసేందుకు మాత్రమేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు అన్నారు. ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టి, బీసీ ప్రజానీకం కొంత వివక్షకు గురవుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని సుందరయ్య కాలనీ, మార్కాపురం మండలంలోని గోగులదిన్నె గ్రామంలో కెవిపిఎస్ జెండాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసిల ఆత్మగౌరవం కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. దళితులు నివసిస్తున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని అన్నారు. దళితులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను దళితవాడల్లో ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శ్మశానాలు లేని గ్రామాలకు శ్మశాన స్థలం కేటాయించాలని కోరారు. భూమిలేని దళితులకు భూమి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సుబ్బయ్య, బాల శేషయ్య, శేషగిరి, విక్టర్, కాశయ్య, ఎలిషా, బుజ్జమ్మ, మరియమ్మ సిఐటియు నాయకులు పి రూబెన్, జె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్‌గా ఇస్సాక్

ప్రజాశక్తి-గిద్దలూరు

పి ఇస్సాక్

గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్‌గా పి ఇస్సాక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మాచర్ల నుంచి బదిలీ పై వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టగా, కార్యాలయ ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికారు. అయితే ఇక్కడ సబ్‌రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ మోహన్ జులై నెలలో ఏసీబీకి చిక్కగా అప్పటి నుంచి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా సీనియర్ అసిస్టెంట్ ఏ నేతాజీ విధులు నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ లేరు. తాజాగా రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్‌గా ఇస్సాక్ బాధ్యతలు చేపట్టారు. అయితే తాజాగా విధులు చేపట్టిన ఇస్సాక్ 2019 తరువాత 4 సంవత్సరాలు పైగా ఇదే గిద్దలూరులో విధులు నిర్వహించారు. మరల సంవత్సరం తరువాత 2025లో ఇదే గిద్దలూరుకు సబ్ రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. 'కొత్తగా వచ్చిన పాత సబ్ రిజిస్ట్రార్' అనే చర్చ గిద్దలూరు ప్రజలలో మొదలైంది.

పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ జగత్ శ్రీనివాస్

పేర్నమిట్టలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్టలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు ఒంగోలు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ ఎన్ జగత్ శ్రీనివాస్ పాల్గొని గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల వల్ల కలుగు ప్రయోజనం గురుంచి రైతులకు వివరించారు. గాలికుంటు వ్యాధి సోకితే పాడి పశువులలో పాల ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుందని తెలియజేశారు. దూడలకు సోకితే మరణ శాతం అధికంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 125 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. కార్యక్రమంలో పేర్నమిట్ట పశు వైద్యాధికారి డాక్టర్ పి చిరంజీవి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే

మార్కాపురం ఉప కలెక్టర్ సహదీద్ వెంకట్ త్రివినాగ్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

గ్రామాల్లో దీర్ఘకాలంగా వేధిస్తున్న భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని మార్కాపురం ఉప కలెక్టర్ సహదీద్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నికరంపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని ఉప కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, తహశీల్దార్ చిరంజీవి పూజ కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప కలెక్టర్ సహదీద్ వెంకట్ త్రివినాగ్ మాట్లాడుతూ నికరంపల్లి గ్రామ పూర్తి విస్తీర్ణం 1964 ఎకరాలు భూమికి సర్వే చేస్తున్నట్లు, రైతులు అందరూ తప్పకుండా హాజరు అయ్యి వారి భూములును సర్వే టీములుకు చూపవలసినదిగా కోరారు. అదేవిధంగా రెవెన్యూ రికార్డులలో ఖచ్చితంగా నమోదు అయ్యేలా చర్య తీసుకోమని సదరు టీములకు ఆదేశాలు జారీ చేశారు. రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. 200 నుంచి 250 ఎకరాలను ఒక బ్లాక్ విభజించడం ద్వారా ఈ బ్లాక్‌కు ఒక బృందం ఉంటుందని, ఈ బృందంలో ఇద్దరు గ్రామ సర్వేయర్లు, వీఆర్వో, వీఆర్ఎ ఉంటారు. బృందానికి మరొక సాంకేతిక సిబ్బంది సాయంగా ఉంటారు. పొలాల గట్లు, విస్తీర్ణాన్ని పక్కాగా కొలుస్తారు. ఎక్కడికక్కడ గ్రామస్థులు, భూ యజమానుల సమక్షంలోనే రీ సర్వే చేస్తారు. విస్తీర్ణం, రైతు వివరాలు, ప్రస్తుత భూ యజమాని, సెటిల్మెంట్ టైటిల్ డీడ్ వంటివి నిర్ధారణ చేయనున్నారు. ముందుగా సమాచారాన్ని ఆయా భూ యజమానులకు తెలియజేసి వారి సమక్షంలోనే హద్దులు నిర్ధారిస్తారు. ఫిర్యాదులుంటే క్షేత్రస్థాయిలోనే పరిశీలించే విధంగా ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. ఇది సర్వే కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సంజీవయ్య, ఆర్ఐ ఫిరోజ్ భాషా, విలేజ్ సర్వేయర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పటం పరిశీలిస్తున్న ఉప కలెక్టర్ సహదీద్ వెంకట్ త్రివినాగ్

ట్రాక్టర్ ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

రైతే దేశానికి వెన్నెముక

ప్రజాశక్తి - కనిగిరి

రైతులు, వ్యవసాయ రంగానికి అనుకూలంగా జిఎస్‌టి సూపర్ గిఫ్ట్ సందర్భంగా పట్టణంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అమరావతి గ్రౌండ్లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకని అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి చేపట్టిన సంస్కరణలు రైతుల కష్టానికి గౌరవం చేకూర్చేలా ఉన్నాయని తెలిపారు. రైతులతోపాటు టిడిపి శ్రేణులు మోటార్ బైకులపై ర్యాలీలో ఉన్నారు. కార్యక్రమంలో ఎడిఎ షేక్ జైనులాబ్దిన్, టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టిడిపి నాయకులు ఆర్ శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, బాలు ఓబులురెడ్డి, గంగవరపు నాగిరెడ్డి పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు చెక్కును పంపిణీ చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - దర్శి

ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం దర్శిలో ప్రారంభించారు. ఆటో రిక్షా, మాక్సి క్యాబ్, మోటార్ క్యాబ్ అర్హులైన డ్రైవర్ల అందరికీ ఈ పథకం వర్తిస్తుందని వివరించారు. పొదిలి రోడ్డులోని బ్రేక్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి అద్దంకి రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, డాక్టర్ లలిత సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మరెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, మోడీ ఆంజనేయులు, కూరపాటి శ్రీనివాస రావు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, చిన్నా, మాడపాకుల శ్రీనివాస రావు, తిండి నారాయణ రెడ్డి, పి పాపావు ఉన్నారు.

కొర్రపాటి రవి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కొర్రపాటికి ఘన నివాళులు

ప్రజాశక్తి - తాళ్ళూరు

మండలంలోని కొర్రపాటివారిపాలెం టిడిపి నాయకులు కొర్రపాటి రవి ఇటీవల మృతి చెందగా శనివారం పెద్దకర్మ నిర్వహించారు. కొర్రపాటి రవి చిత్రపటానికి ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, టిడిపి దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, దొనకొండ టిడిని అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, ముండ్లమూరు, తాళ్లూరు అధ్యక్షులు కుర్రపాటి శ్రీనివాసరావు, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శులు మానం రమేష్‌బాబు, గొల్లపూడి వేణుబాబు, కొర్రపాటివారిపాలెం సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి, రామయ్య, మన్నేపల్లి, నాగం బోట్లవారిపాలెం సొసైటీ అధ్యక్షులు గొంది రమణారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, కైపు రామకోటిరెడ్డి ఉన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో పేదలకు మేలు

ప్రజాశక్తి - పంగులూరు

జీఎస్టీ తగ్గింపు వలన పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన విఒఎల సమావేశంలో మాట్లాడారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ఉద్దేశించి ఆమె మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపును ప్రభుత్వం ఎంతో పగడ్బందీగా అమలు చేస్తుందని తెలిపారు. ఎపిఎం కోటేశ్వరరావు, స్త్రీ నిధి మేనేజర్ నాగ శంకర్, మండల సమైక్య కార్యదర్శి కమలాకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పంగులూరు ఎంపిడిఒ స్వరూపరాణి

యద్దనపూడి : యద్దనపూడి, పోలూరు గ్రామాల్లో సూపర్ జిఎస్‌టి ర్యాలి నిర్వహించారు. సమావేశానికి సర్పంచ్ వలేరు రేణుక అధ్యక్షత వహించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ పిటివి కృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించడం వల్ల పేద, మధ్య తరగతికి కొంత ఉపశమనం లభించిందని అన్నారు. జిఎస్‌టి అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, అశోక్, నాయకులు బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

దొనకొండ : సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై తహశీల్దార్ రమాదేవి, ఎఒ బాలకృష్ణానాయక్ దొనకొండ పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రాక్టర్లు, ట్రాక్టర్ పనిముట్లు, డ్రోన్, డ్రిఫ్ ఇరిగేషన్ జీఎస్టీ తగ్గుదల తర్వాత ఎంత ధరలు తగ్గాయో వివరించారు.

రీ సర్వేలో తప్పులు సరిదిద్దాలని వినతి

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

సచివాలయం సర్వేయర్ నిర్లక్ష్యంగా చేసిన పొరపాటు పనుల కారణంగా ఇబ్బంది పడుతున్నామని, న్యాయం చేయాలని కోమటిగుంట్లకు చెందిన చిట్ల ఆదినారాయణ కోరారు. మండలంలోని కోమటిగుంట్లకు చెందిన ఆయన తహశీల్దారును కలిసి పిర్యాదు చేశారు. చింతపూడు రెవెన్యూ 44/2 సర్వే నెంబర్లో తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమి ఉన్నట్లు తెలిపారు. ఆ భూమికి వారసులుగా ఉన్న తాము బాగ పంపకాలు చేసుకొని, హద్దులు ఏర్పాటు చేసుకుని సాగుచేసుకుంటున్నట్లు తెలిపారు. అయితే రీ సర్వే సమయంలో సింగిల్ ఎల్పీగా నమోదు చేయాల్సి ఉండగా సచివాలయ సర్వేయర్ జీవిత జాయింట్ ఎల్పీగా నమోదు చేసినట్లు చెప్పారు. దీంతో సింగిల్ ఎల్పిగా మార్పు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. తన తండ్రి పేరుతో 45 సర్వే నెంబర్లో 2ఎకరాల భూమి ఉండగా రీసర్వేలో 1.85 ఎకరాలుగా నమోదు చేసినట్లు చెప్పారు. ఈ తప్పులు సరి చేయాలని రెండు నెలలకు పైగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు చెప్పారు. అధికారులు స్పందించి సర్వేయర్ చేసిన తప్పులు సరిచేసి ఇబ్బందులు తీర్చాలని కోరారు. ఈ విషయంపై తహశీల్దారు షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను ప్రజాశక్తి వివరణ కోరగా రీ సర్వే జరిగిన గ్రామాల్లో తప్పులు జరిగాయని, వాటిని సరి చేసేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని, దరఖాస్తు చేసుకుంటే సరి చేస్తామన్నారు.

తప్పులు సరి చేయాలని కోరుతున్న చిట్ల ఆదినారాయణ

ఎజిపి రామకోటయ్యకు అభినందన

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రజల పట్ల సామాజిక బాధ్యత తెలిసిన ప్రజా న్యాయవాది బత్తుల రామకోటయ్యని తహసిల్దార్ కె రవిబాబు, డిప్యూటీ తహశీల్దారు రాఘవరావు తెలిపారు. బత్తుల రామకోటయ్య అద్దంకిలో ఎజిపిగా నియమితులైన సందర్భంగా స్థానిక బిఆర్‌కె భవన్‌లో రామకోటయ్యను కలిసి దుశ్శాలువ, పూల బొకేతో ఘనంగా సత్కరించారు. మండలంలోని పుట్టావారిపాలెంకు చెందిన వారు కావడం విశేషం అన్నారు. ఇందుకు సహకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రామకోటయ్య భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు.

ఎజిపి రామకోటయ్యను అభినందిస్తున్న దృశ్యం

దళిత సంఘాల నిరసన

ప్రజాశక్తి-తాళ్ళూరు

చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టిన సతీష్ నాయుడు అనుచరులపై పీడీ యాక్ట్ పెట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శన తెలిపారు. దారా అంజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు, దళిత బహుజనుల ఆత్మగౌరవానికి ముప్పు అని అన్నారు. రాష్ట్రంలో దళితులపై అంబేద్కర్ విగ్రహాలపై వరుసగా జరుగుతున్న దాడులే, మోడీ మనువాద ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమూలంగా మార్చబోతుందనేందుకు సంకేతాలఇన అన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు పాలెపోగు గడ్లస్, అల్లాడి ప్రమోద్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు అనపర్తి ఆదాము, ఎస్సీసెల్ నాయకులు ప్రభుదాసు, అంబేద్కర్ శ్రామిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రమణయ్య, దేవదాసు, అనపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి విజయలక్ష్మి

ప్రభుత్వ పథకాలతో పేదల అభివృద్ధి

ప్రజాశక్తి - పర్చూరు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ప్రత్యేక అధికారి, డ్వామా పిడి విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం శనివారం నిర్వహించారు. బొమ్మలు సెంటర్లో ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు జెండా ఊపి ప్రారంభించారు. డైరెక్టర్లు షేక్ షంషుద్దీన్, తిరుమలశెట్టి శ్రీహరి, కోడూరి శేష బ్రహ్మాచారి, కారుమంచి కృష్ణ, ఆర్టీఒ రవి నాయక్, పొద వీరయ్య, ఎన్ రంగయ్య చౌదరి, ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్, వెంకటస్వామి, కె సత్యనారాయణ, మస్తానరావు పాల్గొన్నారు.

వాహన చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - పీసీపల్లి

మోటార్ వాహనాల చట్టంపై కనిగిరి సీఐ షేక్ ఖాజావలి అవగాహన కలిగించారు. మోటార్ వాహన చట్టాన్ని అతిక్రమించిన వారికి జరిమానా తోపాటు జైలు శిక్ష కూడా విధిస్తారని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే రూ.వెయ్యి, డ్రైవింగ్ లైసెన్స్ లేని, మైనర్లు వాహనాలు నడిపితే రూ.25వేలు జరిమానా, జైలు శిక్ష, రాంగ్ రూట్, సెల్ఫోన్తో డ్రైవింగ్ చేస్తున్న వారికి రూ.10వేలు జరిమానా విధిస్తారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ.10వేలు జరిమానా విధిస్తారని తెలిపారు. మోటార్ వాహన చట్టం నియమ, నిబంధనలు అనుసరిస్తూ నడపాలని అన్నారు. మోటార్ సైకిల్‌పై ముగ్గురు ప్రయాణించిన ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా మోటార్ వాహనం నడిపిన కూడా జరిమాను విధిస్తామని తెలిపారు.

నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ వి ప్రతాపరెడ్డి హెచ్చరించారు. సచివాలయాల సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఆయన మండలంలోని పెద్ద గోగులపల్లి, ఆర్వేపల్లి, చింతపూడి సచివాలయాలను ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఫీల్డు సిబ్బంది వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి వెళ్లాలని చెప్పారు.

స్వార్థం కోసం సైడ్ కాలువ పూడ్చారు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరంలో ఇటీవల రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులు, రూ.15 లక్షలు జిల్లా పరిషత్తు నిధులతో సిమెంట్ రోడ్డు, సైడు కాలువలు నిర్మించారు. దీనితో ఆ ప్రాంతంలో మురుగు సమస్య, రోడ్డు సమస్య పరిష్కారమైందని ప్రజలు భావించారు. అయితే మధ్యలో ఒక వ్యక్తి తన స్వార్థం కోసం సైడ్ కాలువ పూడ్చివేసి వాడుకోవడంతో ఆ కాలువలో ఉన్న మురుగు నీరు మొత్తం ఎక్కడికి అక్కడ ఆగిపోయింది. ఆ ప్రాంతమంతా మురుగు వాసన, దోమలతో నిండి ఉంటుందని, వర్షం కురిస్తే నీళ్లు మొత్తం రోడ్డు మీదగా వెళుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. ఎంత చెప్పినా ఆ వ్యక్తి వినడం లేదని, తాను ఏమి చేయలేకపోతున్నానని రోడ్డు నిర్మించిన వ్యక్తి చెప్పారు. అధికారులైన చర్య తీసుకుని సైడ్ కాలువలోని మట్టి తీపించి మురుగు నీరు వెళ్లే మార్గం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జిడిసిసి బ్యాంకు రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి - రేపల్లె

జిడిసిసి బ్యాంకులో రుణాలు పొందిన డ్వాక్రా గ్రూప్ మహిళలు వెంటనే రుణ బకాయిలు చెల్లించాలని బ్యాంక్ మేనేజర్ కోరారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో గ్రూపులుగా ఉన్న కొందరు డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకొని చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 11 గ్రూపులకు కలిపి రూ.1.15కోట్లు లింకేజీ రుణాలు తీసుకున్నట్లు బ్యాంకు రికార్డులో ఉన్నట్లు తెలిపారు. రుణాలు ఇప్పిచ్చిన ఆర్పీలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రుణాలు చెల్లించేలా అవగాహన కల్పించాలని అన్నారు. బ్యాంకు నిబంధన ప్రకారం నోటీసులు పంపిస్తున్న తీసుకోకుండా వ్యవహరిస్తున్న రుణ గ్రహీతులు తక్షణం బ్యాంకు అధికారులను సంప్రదించి రుణాల వివరాలు తెలుసుకోవాలని అన్నారు. బ్యాంకు రుణాలు చెల్లించకపోవడం చట్టరీత్యా నేరం అన్నారు. గ్రూపు మహిళలు బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

మాల మహానాడు మహిళా అధ్యక్షురాలిగా లూర్దుమేరి

ప్రజాశక్తి - దొనకొండ

మాల మహానాడు మహిళా అధ్యక్షురాలిగా దొనకొండకు చెందిన మేకల లూర్దుమేరిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా జాన్ పాల్ నియామక పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయటం వలన అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు మాల ఉద్యోగులు అందరినీ ఐక్యం చేయాలని సూచించారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఎం మోషానందం

నైపుణ్యాలు ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - కనిగిరి

పట్టణంలోని శ్రీ బసవతారకం ఐటీఐ కాలేజీలో ఐటీఐ కౌశల్ దీక్షాంత్ సమారోహ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా శనివారం నిర్వహించారు. ఐటీఐ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, ప్రతిభా అవార్డులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం మోశానందం సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. 'ఐటీఐలో నేర్చుకున్న నైపుణ్యాలు జీవితంలో ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై మార్గదర్శనం చేశారు.

బోర్డు ఏర్పాటు చేస్తున్న వైసిపి నాయకులు

ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్ద పులివర్రు పంచాయతీలోని పెదపాలెం వద్ద తెనాలి నుండి రేపల్లె వెళ్ళే ప్రధాన రహదారిలో పెదపాలెంకు చెందిన వైసిపి నాయకులు దున్న ఏసుపాదం కుమారులు స్వచ్ఛందంగా ప్రమాద హెచ్చరిక బోర్డులు శనివారం ఏర్పాటు చేశారు. గ్రామానికి వెళ్లే వంతెనకు ఇరువైపులా ఉన్న స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేసి ప్రయాణికులు స్పీడ్ బ్రేకర్లను గుర్తించే విధంగా చర్యలు చేపట్టారు. ఆర్ అండ్ బి అధికారులు స్పీడ్ బ్రేకర్లు వేసి వదిలివేయడంతో ఆదమరసి వెళ్లే వారు ప్రమాదాలకు గురువుతున్నారు. స్పీడ్ బ్రేకర్ల వలన గతంలో వాహనాలు తిరగబడి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. గ్రామానికి చెందిన దున్నా యేసుపాదం కుమారులు దున్నా మధుసుదన్, దున్నా జైపాల్ సొంత ఖర్చులతో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గతంలో తన తండ్రి రోడ్డు ప్రమాదానికి గురై మరణించారని, తన తండ్రిలా మరొకరికి జరగకూడదనే వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు సూచన మేరకు గ్రామస్తులతో కలిసి రోడ్డుకు ఇరు పైపుల రూ.23వేలతో బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, సర్పంచ్ నీలా ఉషారాణి రమేష్, పల్లికోన సర్పంచ్ బుల్లెద్దు రాజమ్మ ప్రతాప్, సూరేపల్లి ఉప సర్పంచ్ జంగం వాసు ఉన్నారు.

బియ్యం నిల్వ చేసిన డీలరుపై కేసు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికంగా రేషన్ బియ్యం నిల్వలు ఉన్న రేషన్ దుకాణాలపై చర్యలు తీసుకుంటామని సిఎస్ డిటి ఫణి కుమార్ తెలిపారు. మండలంలోని నరసాయపాలెంలో దాది శేషగిరిరావు నిర్వహిస్తున్న చౌక దుకాణంలో 1.15 క్వింటాళ్లు ఉండాల్సిన బియ్యం 23.85 క్వింటాలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయకపోతే సహించేది లేదన్నారు. ప్రతి కార్డుదారులకి తప్పనిసరిగా డీలర్లు రేషన్ సరఫరా చేయాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవకతవకలకు పాల్పడిన డీలర్ల పై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

చిన్నారికి 'వరికూటి' ఆశీర్వాదం

ప్రజాశక్తి - వేమూరు

వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు బాణాల తనీష్, అనూష ఏకైక కుమార్తె చిరంజీవి బాణాల వర్షిక అన్నప్రాసన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకకు వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు హాజరై చిరంజీవి వర్షికను ఆశీర్వదించారు. ఆయన వెంట వైసిపి నాయకులు పెరికల పద్మారావు, సిరాజుద్దీన్ ఉన్నారు.

ఫ్యాప్టో ధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరగనున్న ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఫ్యాప్టో కోశాధికారి చింతల సుబ్బారావు శనివారం తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు గుదిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధన తప్ప బోధినేతర కార్యక్రమాలు లేకుండా చేయాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలని అన్నారు. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని, హై స్కూల్ ప్లస్ ఖాళీలను భర్తీ చేసి యధాతధంగా కొనసాగించాలని అన్నారు. ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని అన్నారు. 12వ వేతన సవరణ, 30 శాతం ఐఆర్ ప్రకటించి, డిఎలను వెంటనే ప్రకటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైసిపిని గెలిపించేందుకు కృషి చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

రానున్న 2029 ఎన్నికల్లో అద్దంకిలో వైసిపిని గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తున్నామని వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. స్థానిక కూకట్ల కన్వెన్షన్‌లో కార్యకర్తల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తల మధ్య వేడుకలు జరుపుకున్నారు. ఈ పుట్టినరోజు రాజకీయంగా తనకు మొదటి పుట్టిన రోజని అన్నారు. దీనిని ఎప్పటికీ మర్చిపోనని తెలిపారు. తాను మొదట సింగరకొండ వచ్చినప్పుడు ఆంజనేయ భక్తులను చూశానని అద్దంకిలోకి వచ్చిన తర్వాత జగనన్న భక్తులను చూస్తున్నానని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. మంత్రి గొట్టిపాటి బుజ్జి గారంటే ప్రత్యేక గౌరవమని, అదే సందర్భంలో వరుసగా నాలుగు సార్లు గెలిచి నియోజకవర్గంలో ఒక విద్యా సంస్థ కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. పచ్చ పార్టీ హామీలు ఇవ్వడం, వెన్నుపోటు పొడవడంలో ముందుంటాయని అన్నారు. సభ ప్రారంభంలో మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అద్దంకిలో జరిగే కార్యక్రమాన్ని విఫలం చేయడం కోసం పోలీసుల రూపంలో ప్రభుత్వం అడుగడుగున ఆటంకాలు సృష్టించిందని అన్నారు. అత్యుత్సాహం చూపే అధికారులను గుర్తుపెట్టుకుంటామని హెచ్చరించారు. సభలో మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ తోమాటి మాధవరావు, పల్నాడు జిల్లా కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ అశోక్‌కుమార్

దళిత ఫిషరీస్ సొసైటీ ఎన్నికలు జరిగేనా?

ప్రజాశక్తి - రేపల్లె

దళిత ఫిషరీస్ సొసైటీ ఎన్నికల్లో పంచాయతీ పెత్తందార్ల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. దళితుల్లో విభేదాలు సృష్టించి, గ్రామ ఆర్థిక వనరులు కొల్ల గొట్టేందుకు పెత్తందార్లు వ్యూహరచన చేస్తూన్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కలెక్టర్ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ఎన్నికలు వాయిదా వేశారు. మండలంలోని కారుమూరు దళిత కుటుంబాలు గత 50ఏళ్ల క్రితమే దళిత షరీస్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలోని మూడు చెరువుల్లో చేపల పెంపకం ద్వారా ఆదాయం పొందుతున్నారు. ఈ సొసైటీ నందు దళిత కుటుంబాలకు చెందిన 30మంది ఓటర్లుగా ఉన్నారు. ప్రతి 5ఏళ్లకు ఒక సారి సొసైటీ ప్రెసిడెంట్ ఎన్నికలు జరుపుకుంటూ చెరువుల్లో చేప పిల్లలు వేసుకొని జీవన భృతి పొందుతున్నారు. పంచాయతీకి రూ.1.20లక్షల పన్నులు చెల్లిస్తున్నారు. అయితే ఫిషర్ మెన్ సొసైటీ 30 మంది రెండు గ్రూపులుగా విడిపోయారు. అందులో 17 మంది ఉన్న వర్గం ఎన్నికలకు ముందే టీడీపి తీర్థం పుచ్చుకున్నారు. మిగిలిన 13 మంది వైసీపీ నుండి ఎన్నికల అనంతరం టీడిపి లోనికి వచ్చారు. వైసీపీలో ఉండి టీడీపీ లోనికి వచ్చిన వ్యక్తులు చెరువుల ద్వారా ఆర్థికంగా లబ్ది పొందవచ్చనే ఉద్దేశంతో తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న వారిని సొసైటీ అధ్యక్షునిగా ఎన్నుకోవాలని ఎన్నికలు జరుగకుండా వాయిదా వేయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వీరికి అనుకూలంగా ఫిషరీస్ అధికారులు వ్యవహరిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ సొసైటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఎన్నికలు వాయిదా వేశారు. సచివాలయం సిబ్బంది నాయకుల కన్నుసన్నల్లో వ్యవహరిస్తూ పంచాయతీ కార్యాలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరిని ఫోటోలు, వీడియోలు తీసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అనేక నాటకీయ పరిణామాల మధ్య ఎన్నికల ప్రక్రియను అధికారులు వాయిదా వేసి నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు దళిత ఫిషరీస్ సొసైటీ ఎన్నికలు ఎందుకు వాయిదా వేశారో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులు సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టాలి

ప్రజాశక్తి - బాపట్ల

చిగురుదశలో వరి పైరును నష్టపరిచే ఎలుకల నివారణకు రైతులు సామూహిక చర్యలు చేపట్టాలని ఎడిఎ కె ధనరాజ్ అన్నారు. మండలంలో పిన్నిబోయిన వారిపాలెం, నందిరాజుతోట గ్రామాల్లో సామూహిక ఎలుకుల నివారణకు రైతులు తీసుకోవలసిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో పర్చూరు ఎడిఎ ప్రవీణ, తాతా జయ ప్రకాష్ నారాయణ, ఎఒ కె శారద, విఎఎ తోట గోపి కృష్ణ, కె రత్నమహాలక్ష్మి, తూర్పు బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, టిడిపి పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి పాల్గొన్నారు.

కర్లపాలెం : ఎలుకల నివారణకు పూనుకుంటేనే వాటి బెడద తగ్గుతుందని ఎఒ సుమంత్ కుమార్ అన్నారు. మండలంలో సామూహిక ఎలుకల నివారణ మందు అన్ని గ్రామాల్లో పంపిణీ చేశారు. జడ్పీటీసీ పిట్టు వేణుగోపాలరెడ్డి హాజరై ఎలుకుల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఒ సుమంత్ కుమార్, ఎడిఎ ప్రవీణ పాల్గొన్నారు.

ఎలుకల నివారణకు సూచనలు చేస్తున్న బాపట్ల ఎడిఎ

రేపల్లె : ఎలుకల నివారణ వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని ఎఒ ఎ మహేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల వద్ద ఎలుకుల మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి, సెక్రటరీ, విఎఎ మణికంఠ పాల్గొన్నారు.

వేమూరు : రైతులు సామూహికంగా ఎలుకల నిర్మూలన చేపట్టాలని ఎఒ గల్లా ప్రేమ సాగర్ సూచించారు. ఎలుకల నిర్మూలన మందు పంపిణీ చేశారు.

మామను చంపిన అల్లుడు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఐలవరం గ్రామానికి చెందిన కారుమూరు రాంబాబు (70) అనే వృద్ధునికి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ ఇస్తుంది. పెన్షన్ సొమ్ముతో బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుకుంటున్నాడు. పెన్షన్ వచ్చిన విషయం తెలుసుకున్న అతని చిన్న అల్లుడు లోయ ఏసు మద్యం తాగేందుకు డబ్బులు అడిగాడని, తనకు మందులకు కావాలని, డబ్బులు ఇవ్వనని చెప్పడంతో అతనిని చేతితో డొక్కలో గుద్దాడని ఎస్ఐ ఎం శివయ్య తెలిపారు. దీంతో అనారోగ్యంతో ఉన్న రాంబాబు కుప్పకూలి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. భార్య సీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - సిఎస్‌పురం

పశువైద్య సిబ్బంది పశుపోషకులకు అందుబాటులో ఉంటూ పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని పశువైద్య శాఖ ఎడి ఆర్ రమేష్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సిఎస్‌పురం, పామూరు మండలాలకు చెందిన పశు వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమం లో డీజీపేట, పామూరు పశువైద్యులు షేక్ మునీర్, హనుమాన్ సాహెబ్ పాల్గొన్నారు.

గౌస్‌కు గాంధీ మెమోరియల్ అవార్డు

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

మండలంలోని చెన్నపునాయునిపల్లికి చెందిన నవోదయ హ్యూమన్ రైట్స్ సొసైటీ చైర్మన్ డాక్టర్ షేక్ గౌస్‌కు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సహారా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలోని ఇండియన్ న్యూస్ మీడియా కౌన్సిల్ మహాత్మా గాంధీ మెమోరియల్ అవార్డును ప్రకటించింది. మహాత్మా గాంధీ పుట్టిన రోజు ఈ అవార్డు ప్రకటించింది. ఆ సంస్థ చైర్మన్ మేజర్ పిఎస్ టూర్ ఈమెయిల్ ద్వారా తనకు అవార్డు పంపించినట్లు గౌస్ తెలిపారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ ఉగ్రనరసింహారెడ్డి

టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - పీసీ పల్లి

మండలంలోని పెద ఇర్లపాడుకు చెందిన పోలు జగన్మోహనరెడ్డి, పోలు రమేష్‌రెడ్డి కనిగిరిలోని ఎమ్మెల్యే కార్యాలయం అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు. వీరికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంఎల్ఎ ఉగ్ర నరసింహారెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులైనట్లు తెలిపారు. మండలంలో వైసిపిలో ముఠా రాజకీయాలు ఎక్కువ అన్నారు. పిసిపల్లి సొసైటీ డైరెక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి వెంట టిడిపి కార్యాలయంకు వచ్చారు. కార్యక్రమంలో కడప ఓబులురెడ్డి, గోగడ రత్నయ్య, మూలే సత్యంరెడ్డి, ఉప్పుగండ్ల శివరామయ్య పాల్గొన్నారు.

వాటర్ సిస్టం ప్రారంభిస్తున్న ఎంఈఓలు

వాటర్ ఫ్రిడ్జ్ బహూకరణ

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

స్థానిక కెజిబివి పాఠశాలకు పామూరు వాస్తవ్యలు గాడి మోహన్ రావ్ కుమారుడు గాడి నర్సింహారావు హాట్, కూల్ వాటర్ సిస్టం శనివారం బహుకరించారు. విద్యార్థుల సౌకర్యార్థం దాతలు బహుకరించిన రూ.10 వేలు విలువ చేసే వాటర్ సిస్టంను ఎంఈఓలు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సీఆర్పీ సతీష్ పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ పునఃప్రారంభించండి

మంత్రి లోకేశ్‌కు కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పెండింగ్‌లోని కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను పునఃప్రారంభించాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి నేతలు కోరారు. ఈ విషయమై మంత్రిని జెఎసి రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో-చైర్మన్ డాక్టర్ పి సాయి రాజు కలిసి వినతిపత్రం అందజేశారు.

మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న సురేష్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాక్ట్ 30/2023 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 114 జీవోను తెచ్చి క్రమబద్ధీకరణకు అర్హులుగా గుర్తించిన 10,117 మందిని రెగ్యులర్ చేసే ప్రక్రియను 2023లో చేపట్టిందన్నారు. ఆయా శాఖల పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు, అర్హతలు నిధి పోర్టల్‌లో నిక్షిప్తీకరించారన్నారు. తరువాత పలు శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతున్న దశలోనే సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా అర్ధాంతరంగా ఆ ప్రక్రియ ఆగిందన్నారు. ఈ విషయమై రాష్ట్ర అడ్వకేట్ జనరల్ నుంచి అభిప్రాయ నివేదిక రావాల్సి ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనమండలిలో ప్రకటించారన్నారు. ఈ ప్రక్రియను పునః ప్రారంభించాలని విద్యా మంత్రిని కోరగా, ప్రభుత్వ విధాన నిర్ణయాన్ని అనుసరించి, పరిశీలించి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

ఇస్లాంపేటలోని మహబూబ్ బాషా మీరాబీ దంపతుల కుమార్తె వివాహానికి చీమకుర్తి విశాల సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ పూనాటి వెంకట్రావు రూ.25 వేలు అందజేశారు. శనివారం ఇస్లాం పేటలో జరిగిన వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొని పేద కుటుంబమైన మహబూబ్ బాషా కుటుంబానికి ఆయన ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పూనాటి వెంకట్రావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఏ.వెంగన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎస్.కె మోమిన్, ఎస్‌కే బాజీ, ఎస్.కె మునీర్, గురవయ్య, మహేంద్ర పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఈకెవైసి చేయించుకోవాలి

డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కోరే కూలీలందరూ ఈకెవైసి చేయించుకోవాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్ తెలిపారు. భారత ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు పని కోరే ప్రతి శ్రామికుడు ఈకెవైసి కచ్చితంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈకెవైసి చేయించుకున్న కూలీలు మాత్రమే నవంబర్ 1 నుంచి పని కోరే అవకాశం ఉందన్నారు. నవంబర్ 7లోపు ఈ పూర్తి చేయాల్సి ఉందన్నారు.

బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. బాధితులకు చట్ట ప్రకారం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ అన్నారు. సంఘటన జరిగిన 24 గంటల్లోనే కేసు నమోదు చేయాలన్నారు. పోలీసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలన్నారు. 40 కేసులకు నిధుల కొరత వల్ల నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. ఇటీవల రూ.21.75 లక్షల నిధులు జిల్లాకు వచ్చాయన్నారు. తక్షణమే పరిహారం నగదును బాధితులకు చెల్లించాలన్నారు. గడిచిన తొమ్మిది నెలల్లో 44 కేసులు నమోదు కాగా, 26 కేసులు చార్జిషీటు వేయగా, 18 కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతుందని డిఎస్పీలు, కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

తెచ్చారు. ఇలాంటి కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం ఉండరాదని సూచించారు. భూ సమస్యలు అధికంగా ఉండే గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ తెలిపారు. ప్రధానమైన సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. అట్రాసిటీ చట్టం నిబంధన ప్రకారం ప్రతి నెల ఆయా గ్రామాలలో పౌరహక్కుల దినోత్సవాన్ని విధిగా జరపాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, కన్వీనర్ రాజదిబోరా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'క్యారవాన్'తో పర్యాటక రంగం అభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న దష్టితో క్యారవాన్ టూరిజంను జిల్లాలో ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం రాత్రి సూర్యలంక బీచ్‌లో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌తో కలసి ప్రత్యేకంగా రూపొందించిన ఓజి డ్రీమ్‌లైనర్స్ క్యారవాన్ సర్వీస్ లగ్జరీ బస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు వచ్చే ప్రతి పర్యాటకులకు విశిష్టమైన అనుభవాన్ని పొందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటకం అభివృద్ధి దిశగా క్యారవాన్ టూరిజం ఒక కొత్త దిశను చూపుతుందన్నారు. పర్యాటకులకు విభిన్న అనుభవాన్ని అందించాలనే ఉద్దేశంతో సమగ్ర ప్రణాళికలు సిద్ధమవుతుందన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక ప్రదేశాలు అన్నీ సందర్శించే విధంగా, భోజన వసతి, చెఫ్, పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను వివరించేందుకు గైడ్‌ను కూడా క్యారవాన్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. శని, అదివారాలలో ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వచ్చే పర్యాటకులకు ఉత్తమ అనుభూతి కలగడంతో పాటు, తక్కువ ఖర్చుతో అందించే విధంగా కేరవాన్ టూరిజం అందుబాటులో తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోనుందని కలెక్టర్ తెలిపారు. ఈ వాహనం వచ్చే శనివారం, ఆదివారం చీరాల బీచ్ వద్ద ప్రజల కోసం ప్రదర్శన ఉంచనున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, జియో క్యారవాన్ సంస్థ ప్రతినిదులు ఉన్నారు.

ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం క్రింద ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ ఆటో డ్రైవర్లకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్ల సేవలో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో రిక్షా, మ్యాక్స్ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ 15వేలు ఆర్థిక సాయం అందించడానికి చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ముందుగా బాపట్ల చీలు రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు ఆటో రిక్షా మ్యాక్స్, క్యాబ్ మోటార్, క్యాబ్ డ్రైవర్లు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల

మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్

నియోజకవర్గానికి సంబంధించి ఆటో రిక్షా, మ్యాక్సీ, క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్లకు రూ.1.74కోట్ల మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంగారావు, తహశీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గాయా?

జీఎస్‌టీ శ్లాబులు మార్పులతో ప్రజలకు పండుగే పండుగ అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊదరగొడుతున్నాయి.అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గాయంటూ పెద్దఎత్తున ప్రచారాలు చేపట్టారు.జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలకు ఆదాయాలు అంటూ పలు కార్యక్రమాలూ చేపడుతున్నారు.యంత్రాంగం దీన్ని ఓ ప్రచార కార్యక్రమంలా చేపట్టింది.జీఎస్‌టీ శ్లాబులు మార్పులు చేశారు.వీటి వల్ల వస్తువుల ధరలు తగ్గిపోతాయని,ఆ మేరకు లబ్ధిపొందుతారని కేంద్రం ప్రకటించింది.వాస్తవానికి ఏ వస్తువుల ధరలు తగ్గాయనేదీ ఇప్పటికీ స్పష్టత లేదు. జీఎస్‌టీ తగ్గిన మేరకు వస్తువుల ధరల్లో మార్పుచేశారు. ఆఫర్ల పేరుతో మొన్నటి వరకూ ఉన్న తగ్గింపును జీఎస్‌టీ మార్పులతో ఎత్తేశారు.దీంతో ధరల్లో మార్పులేదు.ఆఫర్లు పోయినందున ధరలు తగ్గవంటున్నారు.కార్ల విషయంలో ఇదే జరిగింది.ఏసీ,ఎలక్ట్రానిక్స్ వస్తువులపై స్వల్పంగా తగ్గాయి. పెట్రోలు డీజిల్‌పై జీఎస్‌టీ రూపంలో తగ్గుదల లేనందున జనం నిత్యం వాడే ఇంధనాలపై

తగ్గింపు లేదు. నిత్యావసరవస్తువుల ధరల్లో మార్పులేదు. ఎక్కడా ధరలు తగ్గలేదు.యధాతధంగానే ఉన్నాయి. పాలు పెరుగు,కూరగాయలు, నిత్యావసరాల ధరల్లో ఏ మాత్రం మార్పులేదు.హెటళ్లు, రెస్టారెంట్లు ధరల్లోనూ ఇదే పరిస్థితి. రోజువారీ అవసరాలకు సంబంధించిన వస్తువుల తగ్గుదల కనిపించడంలేదు. రవాణాఛార్జీలు తగ్గలేదు.దుస్తుల ధరలపైనా జీఎస్‌టీ ప్రభావం కనిపించడం లేదు. సూపర్‌మార్కెట్‌లోకి వెళ్లి ఏ వస్తువులను పరిశీలించినా ధరల్లో మార్పులేదు.పాత ధరలకే అమ్ముతున్నారు. ప్రచారం కోసం కొన్ని వస్తువుల ధరలు తగ్గినట్లు చూపుతున్నారు.ఇప్పటి వరకూ ఎడాపెడా జీఎస్‌టీలు విధించారు.ఇపుడు పండుగ అంటూ ప్రచారాలు చేస్తున్నారు.ఈ భారం ఎవరు విధించారు?ఇప్పటి వరకూ వసూలు చేసిందెవరు? అన్నదే ఆలోచించాలి.

-శ్రీశైలం రిజర్వాయరు నిండిపోయింది, రెండు రోజులకోసారి దాని గేట్లు ఎత్తేస్తున్నారు. లక్షలాది క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. వెలుగొండ సొరంగాలను, రిజర్వాయరును ఇప్పటికే సిద్ధం చేసినట్లయితే ఈఏడాది నీరు వచ్చేది.రిజర్వాయరు నిండిపోయేది. 43 టిఎంసీల నీటిని వినియోగంలోకి తెచ్చుకునే వీలుండేది. ఇపుడు ఆ అవకాశాన్ని కోల్పోయాం. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలోనే పనులు పూర్తికాకుండానే దాన్ని ప్రారంభించారు. ఇపుడూ అదే పరిస్థితి. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. ఫీడర్ కాలువకు ఇపుడు మరమ్మతులు చేపడుతున్నారు. రూ.371 కోట్లతో కాలువ మరమ్మతులకు టెండర్లు పిలిచారు. పనులు చేపట్టేదెపుడు? వాటిని పూర్తిచేసేదెపుడు? అన్నదే ఇపుడ ప్రశ్నార్థకంగా మారింది. ఎందుకంటే వచ్చే సీజన్‌కు నీరిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో జరిగే పనులను చూస్తే ఇప్పట్లో పూర్తవడం కష్టంగానే ఉంది. ఏదేమైనా కృష్ణానదికి భారీగా వరద వస్తోంది. ఆ నీటిని సద్వినియోగం చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది.

-ఎట్టకేలకు ఆటో డ్రైవర్లకు రూ.15వేలు వేశారు. ఒంగోలులో జరిగిన ఆటోడ్రైవర్ల సేవా కారక్రమానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నేతలూ ఆటోడ్రైవర్లు అవతారం ఎత్తారు. ఒంగోలు ఎమ్మెలే ఆటోనడపగా.. మంత్రి, ఎంపీ తదితరులు ఆటోలో ఎక్కారు. ఆటో డ్రైవర్లుతో సంబరాలు జరుపుకున్నారు. డ్రైవర్లకు చెక్కులు అందజేశారు. జిల్లాలో 11,356 మంది ఆటో డ్రైవర్లకు రూ.17.3కోట్లు జమచేశారు. కూటమి ప్రభుత్వం ఆటోడ్రైవర్ల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. బాపట్ల జిల్లా అద్దంకిలోనూ ఇన్‌చార్జి మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఆటోడ్రైవర్లకు చెక్కులు పంపిణీ చేశారు.

-కృష్ణానది వరదలకు బాపట్ల జిల్లా లంకగ్రామాలు విలవిలల్లాడిపోయాయి. పంటలు నీటమునిగాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కృష్ణానది సమీపంలో ఉన్న లంకలు మునిగాయి. జనజీవనం స్థంభించింది. పలు రకాల పంటలకు నష్టం జరిగింది. పసుపు వంటి పంటలు నీటమునిగాయి. రైతులు నష్టపోయారు. అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. ఎగువ నుంచి భారీగా వరదనీరు రావడంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఇపుడిపుడే వరద నుంచి తేరుకుంటున్నాయి.

-సీజనల్ వ్యాధులు తీవ్రరూపం దాల్చుతున్నాయి. గాలితో వైరస్‌ల ప్రభావంతోపాటు నీటి కలుషితం, పారిశుధ్యలోపం వల్ల దోమలు పెరిగాయి. దోమల దాటికి డెంగ్యూ విజృంభిస్తోంది. వైద్యశాఖ సాదాసీదా చర్యలతో కాలం గడుపుతోంది. జిల్లాలో జ్వరాలు, జలుబులు తీవ్రంగా ఉన్నాఇయ. సీజనల్ వ్యాధుల దెబ్బకు జనం బెంబేలెత్తుతున్నారు.యంత్రాంగానికి ఈ సమస్యలు పట్టడం లేదు. ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. వ్యాధుల దెబ్బకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

మతగణన కాదు.. కులగణన కావాలి

నేటికీ స్వతంత్ర ఫలాలు అందని కులాలెన్నో..

రౌండు టేబుల్ సమావేశంలో పార్టీల నేతలు

ప్రజాశక్తి-ఒంగోలుసిటీ

దేశంలో ప్రజలకు కావాల్సింది మతగణన కాదని, కుల గణన అని వామపక్షాల నేతలు అభిప్రాయపడ్డారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లో కూడా జనగణనతో పాటుగా కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జనగణనతో పాటుగా కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. కులాల జనాభా ప్రాతిపదికన వారికి సంక్రమించవలసిన హక్కులు వారికి కేటాయించాలని, అలాగే త్వరలో రాష్ట్రంలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కుల ప్రాతిపదికన రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పాలనలో దేశంలోని మైనార్టీలకు వ్యతిరేకంగా ఎన్ఆర్‌సి వంటివి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోని వైసిపి, టిడిపి వంటి పార్టీలు వాటికి అనుకూలంగా ఓటు వేసి, మైనార్టీ ప్రజల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించాయన్నారు. దేశంలోని ప్రజలకు సనాతన ధర్మం కాదని, సమధర్మం కావాలని డిమాండ్ చేశారు. అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో యువత రిజర్వేషన్ కోల్పోయి నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు శివప్రసాద్, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు, మొండి బండ కుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పి సుధాకర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎల్ రాజశేఖర్, సిపిఐ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి సుబ్బారావు, ఏపీ హేతువాద సంఘం జిల్లా అధ్యక్షులు బేగ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం కుల గణనపై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ ద్వారా పార్లమెంటుకు పంపేలా తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.వెంకట్రావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వీరారెడ్డి, కృష్ణగౌడ్, సయ్యద్ యాసిన్, కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆర్ రామకృష్ణ, నల్లూరి మురళి, ఎం.విజయ, డి.శ్రీనివాస్, మౌలాలి, ప్రభాకర్, ఖాసీం, లక్ష్మి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.